సభ విజయవంతం కావాలని పూజలు

ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగసభ విజయవంతం కావాలని కోరుతూ అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఏడుపాయల వన దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సిద్దార్థ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు భవాని, నరేంద్ర ముదిరాజ్, దశరథ్, సాయి తదితరులు పూజలు చేశారు.

– అంబర్‌పేట, ఏప్రిల్ 20

చదువుకు పేదరికం అడ్డురాదు

విద్యార్థులకు బహుమతులు అందజేసిన శ్రీనివాస్‌గుప్తా

కాచిగూడ, ఏప్రిల్ 20 : చదువుకు పేదరికం అడ్డు రాదని, కష్టపడి చదివితే ఫలితా లు వెతుక్కుంటూ వస్తాయని తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. వైశ్య హాస్టల్ అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్ అధ్యక్షతన ఆదివారం కాచిగూడలో వైశ్య హాస్టల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ గుప్తా హాజరై ఇటీవల నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. హాస్టల్ ప్రధాన కార్యదర్శి పబ్బతి రవి ప్రసన్న కుమార్, కోశాధికారి పి. రాజేశ్వరరావు, వి.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, శైలేంద్రనాథ్‌గుప్త, వెంకటేశ్వరరావు, ట్రస్ట్ బోర్డ్ కోశాధికారి వెంపటి మధు, మేనేజర్ రమేశ్, హాస్టల్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు విశ్వ తెలుగు - వెలుగు

పురస్కారాల ప్రదానం

ఖైరతాబాద్, ఏప్రిల్ 20 : అంతర్జాతీయ సాంస్కృతిక, సారస్వత సంఘం (ఇట్కలా) ఆధ్వర్యంలో ఈ నెల 22న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలుగు– వెలుగు పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు, సంస్కృతి రత్న డాక్టర్ కె. ధర్మారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ కళాకారులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారికి ఈ పురస్కారాలను అందజేస్తామన్నారు. కార్యక్రమానికి శాసనమండలి సభాపతి గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్ సింగ్ అన్నారు. ఆదివారం ఏడుపాయల వనదుర్గ దేవి ఆలయంలో తెలంగాణలో తిరిగి సీఎంగా కేసీఆర్ కావాలని కోరుతూ కార్వాన్ నియోజకవర్గం నాయకులు పూజలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు గున్నాల రంగారెడ్డి పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 20

ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

అబిడ్స్, ఏప్రిల్ 20: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని జిసి హాల్ లో ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టీవీ గోపాలచారి విచ్చేసి ప్రసంగించారు. స్వాతంత్రానికి పూర్వం ప్రారంభించిన ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ నేతృత్వంలో పలు విద్యాసంస్థలు కొనసాగుతున్నాయని తెలిపారు ఒక మంచి ఉద్దేశంతో ఆనాడు ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ స్థాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ జి. భాగ్యనారాయణ, కార్యదర్శి బి.ఎన్. రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శి టి.చంద్రశేఖర్, కోశాధికారి బి.హనుమంత రావు, ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ ప్రభా శంకర్, సభ్యులు హరినాథ్ రెడ్డి, సుఖేష్ రెడ్డి, అశ్విన్ మార్గం, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు, ఎకనామిక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టీవీ గోపాలాచారి

అవార్డులను బహూకరిస్తున్న కొంపల్లి సత్యనారాయణ, మల్యాద్రి

సేవారత్న, ప్రతిభారత్న

రవీంద్రభారతి, ఏప్రిల్ 20 : హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో పలువురు సామాజిక సేవకులకు హెచ్ఆర్‌పీఎస్ సేవారత్న, ప్రతిభారత్న అవార్డుల బహూకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, రిటైర్డ్ జిల్లా జడ్జి, సుప్రీం కోర్టు న్యాయవాది నేరెళ్ల మల్యాద్రి, హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ, బీరెల్లి చంద్రశేఖర్‌గుప్తా విచ్చేసి వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారికి పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా నేరెల్ల మల్యాద్రి మాట్లాడుతూ.. సమాజసేవకులకు అవార్డులు బహూకరించడం వల్ల వారు సమాజానికి మరింత సేవలు అందిస్తారని పేర్కొన్నారు. హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజసేవకులను గుర్తించి అవార్డులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు.

వైభవ్‌నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ నేత బి. వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వైభవ్‌నగర్ కాలనీ వాసులు

అంబర్‌పేట, ఏప్రిల్ 20 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ వైభవ్‌నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ వాసులు కార్పొరేటర్ బి. పద్మ తరపున కాలనీకి వచ్చిన బి. వెంకటరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో ఉన్న పార్కు రీమోడలింగ్ పనులు ఆగిపోయాయని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, వాన నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మధుసూధన్‌రెడ్డి, సిద్దార్థ్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భార్గవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆరే కటికలను బీసీ-ఏ, లోకి మార్చాలి

మాట్లాడుతున్న ఆరే కటిక సంగ్ ఇసామియా బజార్ అధ్యక్షుడు హెచ్. రమేశ్ కుమార్

కాచిగూడ, ఏప్రిల్ 20 : ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన ఆరె కటికలను బీసీ–డి, గ్రూప్ నుంచి బీసీ– ఏ, లోకి మా ర్చాలని ఆరే కటిక సంగ్ ఇసామియా బజార్ అధ్యక్షుడు హెచ్. రమేశ్ కుమార్ ప్రభుత్వా న్ని కోరారు. ఆదివారం నింబోలాఅడ్డా ఏకే భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆరెకటికలు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని, ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొన్నేళ్లుగా ఆరే కటిక్ సాంగ్ ఆధ్వర్యంలో విడో పెన్షన్లు, పేద విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగుల పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు,పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ నేర్పుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యదర్శి జ్ఞానేందర్, ఉపాధ్యక్షుడు సాయి సచితనంద్, కోశాధికారి సూర్య ప్రకాశ్ సింగ్, హరినా రా యణ, ట్రస్ట్‌సభ్యులు, మాజీ డి ప్యూటీ మేయర్ సుభాష్‌చందర్ జీ. శంకర్, నరహరి, శ్యాంసుందర్, రఘునాథ్, సతీశ్ పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

దుండిగల్ : ఓ యువతి అదృశ్యమైన ఘటన సూరారం పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరా లు.. కు త్బుల్లాపూర్ సర్కిల్, సుభాష్‌నగర్ డివిజన్ పరిధి, సూరారం కాలనీ, గృహ సముదాయంలో మామిళ్ల సూర్యకళ, రాజ్ కుమార్‌ల కుమార్తె స మంత ఇంటర్ చదువుతోంది. వారు ప్రై వేట్ ఉద్యోగులు. శనివారం రాత్రి కుటుంబసభ్యులు భోజనం చేసిన తర్వాత అర్ధరాత్రి వరకు టీవీ చూసి పడకున్నారు. ఉదయం సమంత కనిపించలేదు. పరిసర ప్రాంతాలు, స్నేహితులు, బంధు వు ఇండ్లల్లోనూ ఆరా తీసినప్పటికీ ఆచూకీ తెలియలే దు. ఆదివారం సూర్యకళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉన్నది.

రైతులను పట్టించుకోని ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలి

సమావేశంలో మాట్లాడుతున్న జవాన్, కిసాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గండే సురేంద్రనాథ్

రవీంద్రభారతి, ఏప్రిల్ 20 : సైనికులు, రైతులను పట్టించుకోని ప్రభుతాల అకృత్యాలను నిలువరించేందుకు భారతీయ జవాన్ కిసాన్ పార్టీ అవిర్భవించిందని, సైనికులు, రైతుల కోసం పనిచేస్తుందని భారతీయ జవాన్ కిసాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గండే సురేంద్రనాథ్, నారాయణ ప్రభాకర్ అంకుష్ అన్నారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వక్తలు నారాయణ ప్రభాకర్ అంకుష్, జాతీయ సమన్వకర్త సుదర్జీ మోహన్‌రావు, జగ్‌బీర్‌సింగ్, టి. రమేశ్, బోల్లి ఆదామ్‌రాజ్, కొండ్రు అజయ్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టే సైనికుల సమస్యలు గాలికి వదలేస్తున్నారని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల అభ్యున్నతి కోసం బీజేకేపీ పార్టీ పనిచేస్తుందన్నారు. దేశం కోసం పోరాడిన సైనికులు దేశానికి అన్నం పెట్టే రైతన్నలు అందరూ ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. సునీత, శివప్రసాద్‌గౌడ్, ఎం. రాజయ్య, పి. నిరంజన్‌రెడ్డి, మాధవరెడ్డి, జి.హనుమంతరావు, ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పుస్తకాల ఆవిష్కరణ

కథా ప్రపంచం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వాడ్రేవు వీరభద్రుడు

రవీంద్రభారతి, ఏప్రిల్ 20 : మలిశెట్టి సీతారామ్ స్మారక సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ కవి కథా రచయిత జుజ్జూరి వేణుకు ప్రముఖ సినీ దర్శకుడు అంకురం ఫేమ్ ఉమామహేశ్వరరావు, ఎమ్మెస్సార్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులు మలిశెట్టి శ్యాంప్రసాద్ అందించా రు. ఆదివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో మూడు పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ప్రముఖ రచయితలు వాడ్రేవు చిన వీరభద్రుడు, యాకూబ్, విశ్వ రుషి వాసిలి వసంతకుమార్, కె.పి. అశోక్‌కుమార్, విరాజా రాంమోహన్‌రావు, దర్శకులు ఉమామహేశ్వరావు, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీతల రమేశ్ కార్తీక్‌నాయక్, ప్రముఖ జర్నలిస్ట్, సాహితీ వేత్త తాడి ప్రకాశ్, నందిగం కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెస్సార్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ జాతీ య స్థాయిలో నిర్వహించిన కథల పోటీలలో బహుమతి పొందిన కథలతో కథా ప్రపంచం 2024 కథా సంకలనాన్ని వాడ్రేవు చిన వీరభద్రుడు, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి నవల, సాక్షాత్కారంను వాసిలి వసంతకుమార్, పలమనేరు బాలాజీ లోపలేదో కదులుతున్నట్లు కవితా సంపుటిని సినీ దర్శకులు ఉమామహేశ్వరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మూడు పుస్తకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్వీ రామిరెడ్డి, వేమూరి సత్యనారాయణ, రోహిణి వంజారి, గండికోట వారిజ, నళిని ఎర్ర, సమ్మెట ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

కాచిగూడ, ఏప్రిల్ 20: రైలు ఢీకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(65) ఆదివారం మలక్‌పేట.. డబీర్ పూర రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా అదే సమయంలో వచ్చిన గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో ఆ వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. నీలి రంగు చొక్క, ఆకుపచ్చ రంగు లుంగీ ధరించి, ఎత్తు 5.2 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 9948695948 లో సంప్రదించాలని తెలిపారు.

ఫోన్ల దొంగ అరెస్ట్

కాచిగూడ, ఏప్రిల్ 20: రద్దీగా ఉన్న రైళ్ల ను ఎంచుకొని ఫోన్ల దొంగతనాలకు పాల్పడుతున్న యువకున్ని కాచిగూడ రైల్వే పోలీ స్ లు అరెస్ట్ చేశారు. రైల్వే ఇన్ స్పెక్టర్ ఎల్ల ప్ప వివరాల ప్రకారం.. పటాన్ చేరులోని చంపాపేట్‌కు చెందిన జంపయ్య కుమారుడు శ్రీకాంత్(21) జులాయిగా తిరుగుతూ రద్దీగా ఉన్న రైళ్లలో ఫోన్ లను దొంగిలిస్తూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తుంటాడు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ఫోన్లను దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు కాచిగూడ రైల్వే స్టేషన్ లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు విచారించగా చేసిన దొంగతనం ఒప్పుకున్నాడు.శ్రీకాంత్ నుంచి రెండు ఫోన్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

అకోలా రైల్లో దొంగతనం

కాచిగూడ, ఏప్రిల్ 20: అకోలా రైల్లో ఎస్–2లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని రాజేగావ్‌కు చెందిన రాందాస్ కుమారుడు జ్ఞానేశ్వర్ రాందాస్ (30) 18 వ తేదీన తిరుపతి నుంచి పూర్ణ రైల్వే స్టేషన్‌కు వెళ్తుండగా కాచిగూడ రైల్వే స్టేషన్‌లో బ్యాగు చూసుకునేసరికి అందు లో ఉన్న రూ.10,500, రెండు ఐఫోన్లు, విలువైన వస్తువులు దొంగిలించారు. ఆదివారం జ్ఞానేశ్వర్ రాందాస్ రైల్వే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

విద్యా ప్రమాణాల పెంపుతోనే వెనుకబాటు తనం మాయం

గంగ పుత్ర టీచర్స్ రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొన్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 20 : వెనుకబడిన కులాల్లో విద్యా ప్రమాణాలు పెంచడం ద్వారానే వెనుకబాటు తనాన్ని పోగొట్టవచ్చని వక్తలు అన్నారు. తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో గంగ పుత్ర టీచర్స్ రాష్ట్ర స్థాయి సదస్సు గంగ పుత్ర విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం తుల సీరాం దాస్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీ నారాయణ పాల్గొని విద్య గొప్పదనాన్ని వివరించారు. గంగ పుత్రులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలంటే ఉన్నత చదువులు అభ్యసించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గంగ పుత్ర టీచర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ జి. మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా ఇ. గోపి, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ బి రమేశ్, జి. శ్రీకాంత్, ఎం రాజ్యలక్ష్మి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్. రమాదేవి, ఆర్. వీరస్వామి, కోశాధికారిగా ఏ శ్రీనివాస్ ఎన్నికైనట్లు తెలిపారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

వార్షికోత్సవాలలో పాల్గొన్న నృత్యకారిణులతో వక్తలు

రవీంద్రభారతి, ఏప్రిల్ 20 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, పంచమవేద నాట్య నిలయం 32వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా కూచిపూడి నృత్యగురువు వేదాంతం రాధేశ్యాం, డాక్టర్ మామిడి హరి కృష్ణ, మ్యూజిక్, డాన్స్ కాలేజీ అధ్యాపకురాలు డాక్టర్ ఆర్.ప్రసన్నరాణి, యువకళావాహని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ, మంజుల రాణి తదితరులు విచ్చేసి పంచమవేద నాట్య నిలయం 32 వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ అనంతరం వక్తలు మాట్లాడుతూ పంచమవేదం నాట్య నిలయం కూచిపూడి నాట్య శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఎంతగానో ఆకట్టుకున్నదని అన్నారు. అంతరించి పోతున్న నృత్యకళలను కాపాడుకోవాల్సిన బాధ్యత నాట్యగురువులపై ఉందన్నారు. వ్యవస్థాపకురాలు, నాట్యగురువు ఆర్.కనకదుర్గ తన శిష్యబృందానికి కూచిపూడి నృత్యంలో చాలా చక్కగా శిక్షణను ఇచ్చి విద్యార్థులను గొప్ప కళాకారులుగా తయారుచేసిందని అన్నారు. సభకు ముందు కూచిపూడి నృత్యకారిణులు ప్రదర్శించిన నృత్యం అలరించింది. ఈ కార్యక్రమంలో పలువురు కూచిపూడి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



చలో.. వరంగల్

వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లేందుకుగాను బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ కార్పొరేటర్ మహేశ్ యాదవ్ సన్నాహక సమావేశం నిర్వహించారు. చలో వరంగల్‌కు సభ తరలి వెళ్లే అంశాలను చర్చించారు.

–ఖైరతాబాద్

నృత్యకళలు భారతీయ సంస్కృతిలో భాగం

వర్క్‌షాప్‌లో పాల్గొన్న గురువులను, కళాకారులను సత్కరించిన వక్తలు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 20 : శాస్త్రీయ సంగీత నృత్యాలు, లలితకళలు, జానపదాలు అన్నీ భారతీయ సంస్కృతిలో భాగమని రాష్ట్ర ఖజానా,లెక్కల శాఖ ఉపసంచాలకురాలు జి. వసుంధర అన్నారు. సుల్తాన్‌బజార్‌లో గల శ్రీ కృష్ణ దేవరాయ తెలుగు భాషానిలయంలో నవ్య నాటక సమితి నిర్వహించిన మూడురోజుల 'చైత్ర చంద్రిక' అభినయ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై, ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకళాకారులందరూ మన సంస్కృతికి రాయబారులని అన్నారు. యువ కళాకారులు ఉత్సాహభరితంగా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. నిర్వాహకులు స్వప్నసుందరినినీ ఘనంగా సత్కరించడంతో ఈ వర్క్‌షాప్‌లోపాల్గొన్న గురువులు , యువ నృత్యకళాకారులను ప్రఖ్యాత నర్థకీమణి, పద్మభూషణ్, విదుషీ స్వప్నసుందరి ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగానృత్యరీతులలో కూడా అనేక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. అభినయం నాట్యానికి ఎంతో ముఖ్యమైనదని, నృత్యప్రదర్శన రక్తి కట్టాలంటే అభినయం ఎంతగానో అవసరమని అన్నారు. నృత్య గురువు, కార్యక్రమ సమన్వయకర్త నిష్ఠల సుధామాల 2025 – 26 వ సంవత్సరంలో నవ్య నాటక సమితి నిర్వహించే కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. నృత్య గురువులు డా. ఇందిరా హేమ, మధుమతి కులకర్ణి, లక్ష్మీ మానస, మాధవీమాల కార్యక్రమ పర్యవేక్షణ చేశారు. నవ్య నాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, బాలాజీ శర్మ, కృష్ణకన్నారావులు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

యువత ఉచిత శిక్షణ శిబిరాలను ఎంచుకొని తమకు నచ్చిన రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి అన్నారు. మే 1 నుంచి 30వరకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ భావన రుషి కాలనీ శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో నిర్వహించనున్న ఉచిత కంప్యూటర్ కోర్సులకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ కోర్సులు, టైపింగ్, రైటింగ్, సీ లాంగ్వేజ్ లాంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. యువతకు ఉపయోగపడే ప్రాజెక్టులపై తమ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. గొంత్యాల శ్రీనివాస్, సామల యాదయ్య, కొంకటి ఆంజనేయులు పాల్గొన్నారు.

– మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 20